బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- రూ.30 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

రఘునాథపల్లి, జనవరి 8: బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని మండెలగూడెంలోని మత్స్య కార్మిక సంఘంలో సభ్యులైన 60 మంది మహిళలకు జనగామ యూనియన్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్‌రావు ద్వారా రూ.50 వేల చొప్పున మొత్తం రూ.30 లక్షలు మంజూరు చేశారు. వాటికి సంబంధించిన చెక్కులను సోమవారం బండా ప్రకాశ్, కడియం శ్రీహరి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మహిళలతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నారు. బ్యాంకు రుణాలు తీసుకున్న మహిళలు చేపలతో పాటు పచ్చళ్లు విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. హనుమకొండకు చెందిన ఓ గ్రూప్ సభ్యులు 10 మంది కలిసి పిండి వంటలు చేసి అమెరికాకు ఎగుమతి చేస్తూ నెలకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కంటే ఎక్కువ సంపాదిస్తున్నారని కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తా : కడియం శ్రీహరి

గ్రామంలో వీవోల సంఘాలు, మత్స్య కార్మిక సంఘం ఉన్నందున కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని స్థానికులు కోరగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. డాక్టర్ మాచర్ల భిక్షపతి మత్స్య కార్మిక సంఘం అభివృద్ధికి పాటుపడుతూ మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించడం అభినందనీయమన్నారు. అనంతరం మహిళలు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉత్తెపు ఉమా సత్యనారాయణ, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కట్ల సదానందం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్ యాదవ్, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, ఆర్బీఎస్ జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, నాయకులు చెంచు రమేశ్, వీ శివప్రసాద్, మడ్లపల్లి సునీత, బిర్రు మధు, బంద కుమారస్వామి, లోనె శ్రవణ్‌కుమార్, రేసు కుమార్, గుడి రాంరెడ్డి, జేరిపోతుల మహేందర్, ఎన్ యాకస్వామి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రాము

ప్రభుత్వ సదుపాయాలను వినియోగించుకోవాలి

- ప్రభుత్వ పాఠశాలల తనిఖీలో జిల్లా విద్యాశాఖాధికారి రాము

దేవరుప్పుల, జనవరి 8: పాఠశాలల్లో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఎదగాలని డీఈవో రాము సూచించారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చదువులో వెనకబడిన వారిని మెరుగుపర్చాలన్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలను విద్యార్థులు ఆకళింపు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అంబటి అంజయ్య, ఉపాధ్యాయురాలు ఉమారాణి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కేక్ కట్ చేస్తున్న అదనపు కలెక్టర్ సుహాసిని

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

జనగామ చౌరస్తా, జనవరి 8 : లూయిస్ బ్రెయిలీ జయంతిని సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సుహాసిని లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంధులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో పాటు బ్యాక్ లాగ్ పోస్టుల్లో అంధులకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం అంధుల కమిటీ అధ్యక్షుడు కుమార్, ఉదయ్ కేతన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డీఎంహెచ్‌వో ప్రశాంత్, డీఆర్డీఏ డీపీఎం వినీత, కార్తీక్, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై మహిళలకు శిక్షణ

జనగామ చౌరస్తా, జనవరి 8 : జనగామ పట్టణం 12వ వార్డు వీవర్స్ కాలనీలో శ్రీ కల్ప సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధిపై శిక్షణను సోమవారం కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి ప్రారంభించారు. దీనికి సంబంధించిన వివరాలను సంస్థ నిర్వాహకులు సుందరయ్య, టీవీకే రెడ్డి తెలిపారు. టైలరింగ్, బ్యూటీషన్, మగ్గం వర్క్, హోం నీడ్ ప్రొడక్ట్ (సర్ఫ్, ఫినాయిల్, షాంపు) తయారీపై అవగాహన కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలు యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గుర్రం నాగరాజు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' దరఖాస్తుల డాటా ఎంట్రీ పరిశీలన

జఫర్‌గఢ్, జనవరి 8 : తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను ఎంట్రీ చేస్తున్నారు. సోమవారం స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ డాటా ఎంట్రీని పరిశీలించి ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఆర్ఐ అనిల్‌బాబు, జేపీఎస్‌లు ఉన్నారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

పాలకుర్తి, జనవరి 8 : సీనియార్టీ ప్రాదిపతికన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు బైకాని వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను జడ్పీఎస్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణితో కలిసి ఆవిష్కరించారు. వెంకన్న మాట్లాడుతూ పదోన్నతుల విషయంలో టీఈటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, సోమయ్య, శ్రీనివాస్‌గుప్తా ,రాష్ట్ర కార్యదర్శులు రాజిరెడ్డి, సరిత, మండల అసోసియేట్ అధ్యక్షుడు రామానుజన్, విజయ్‌కుమార్, శోభారాణి, నరసింహమూర్తి పాల్గొన్నారు.

'ప్రజాపాలన' దరఖాస్తుల కంప్యూటరీకరణ పూర్తి చేయాలి

వీసీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, జనవరి 8 : 'ప్రజాపాలన' దరఖాస్తుల కంప్యూటరీకరణను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ వానకాలం, యాసంగి 2022–23కు సంబంధించిన సీఎమ్మార్‌పై మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం అధికారులతో తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ శివలింగయ్య సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎలాంటి జాప్యం లేకుండా మిల్లర్లు సీఎమ్మార్ టార్గెట్ పూర్తి చేసేలా అధికారులు తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్‌కుమార్, సుహాసిని, డీసీఎస్‌వో రోజారాణి, డీఎం సివిల్ సప్లై టీఎన్ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

16 నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 8 : మండలంలోని చాగల్‌లో ఈ నెల 16 నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం హనుమకొండలోని తన నివాసంలో ఆవిష్కరించారు. కడియం ఫౌండేషన్ సహకారంతో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్, స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి, స్వాగత్ యూత్ అధ్యక్షుడు కూన రాజు, యూత్ సభ్యులు కూన రమేశ్, వేళ్ల శ్రీకాంత్, జాబు అనిల్, ఎస్ ప్రజేశ్, బూర్ల యాకయ్య, పాషా, ఎస్‌కే ఇమ్రాన్, యూత్ అధ్యక్షుడు పొన్న రాజేశ్ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే కడియం పరామర్శ

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని తాటికొండకు చెందిన కడియం యువసేన సోషల్ మీడియా ఇన్‌చార్జి మేకల శ్రీకాంత్ తండ్రి కొమురయ్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పొన్న శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, ఆర్బీఎస్ జిల్లా సభ్యుడు మధుసూదన్‌రెడ్డి, రాంబాబు, జఫర్‌గఢ్ సొసైటీ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఉప సర్పంచ్ ఎం రాములు, నాయకులు అక్కనపల్లి బాలరాజు, హీరాసింగ్, కడియం యువసేన అధ్యక్షులు నాగరాజు, హఫీజ్, యాట అశోక్, ఇల్లందుల విజయ్, సంపత్ రాజు, నాయకులు శివచరణ్, పల్లె శ్రీనివాస్, సూత్రపు సంపత్, యాద రజినికుమార్, గొరిగె రాజు పాల్గొన్నారు.

వెంకట్‌రెడ్డి మృతికి బీఆర్ఎస్ నాయకుల నివాళి

దేవరుప్పుల : మండలంలోని కడవెండికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దుబ్బాక రత్నాకర్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. మండల నాయకులు వెంకట్‌రెడ్డి మృతదేహంపై పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, చింత రవి, కొల్లూరు సోమయ్య, కొత్త జలేందర్‌రెడ్డి, పోతిరెడ్డి లీనారెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, హనుమంతు, అర్జున్, సాయిలు, కత్తుల సుధాకర్, కొండాజీ, బస్వ వెంకన్న, పడమటింటి కొమురయ్య, రవీందర్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

8,567 దరఖాస్తులు ఆన్‌లైన్

దేవరుప్పుల, జనవరి 8 : మండల వ్యాప్తంగా 13,010 కుటుంబాలు వివిధ సంక్షేమ పథకాల కోసం అభయహస్తం దరఖాస్తులు అందించారు. వాటిలో సోమవారం వరకు 8,567 దరఖాస్తులు ఆన్‌లైన్ చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వాటిని రెండు రోజుల్లో పూర్తి చేస్తామని ఎంపీడీవో ఉమామహేశ్వర్ తెలిపారు.

రిలే దీక్షలకు తరలిన రైల్వే కార్మికులు

రఘునాథపల్లి జనవరి 8: పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌సీఆర్ఈఎస్, ఎన్ఎస్ఆర్ఐ, సంఘాల ఆధ్వర్యంలో ఆలేరులో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు కార్యదర్శి బొల్లపల్లి సతీశ్ నేతృత్వంలో రఘునాథపల్లి, ఇప్పగూడెం నుంచి రైల్వే కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా రైల్వే సిబ్బంది దీక్షలో కూర్చొని పోరాటానికి మద్దతు తెలిపారు. తరలి వెళ్లిన వారిలో ఎస్‌సీఆర్ఈఎస్ చైర్మన్ తిరుపతి, కార్యదర్శి యాదగిరి, గణేశ్, రాము, రాజు, శేఖర్, రాజశేఖర్, బెజ్జం శ్రీనివాస్, బొల్లపల్లి శ్రీనివాస్, పూర్ణచందర్, శ్రీనివాస్ ఉన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ అవిష్కరణ

బచ్చన్నపేట, జనవరి 8 : పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, నోడల్ అధికారి మూర్తి, ఎంఎన్‌వో వెంకట్‌రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు బొంపల్లి సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, రాష్ట్ర నాయకులు గట్టు రామచంద్రం, నాయకులు ప్రభాకర్, సుధాకర్, నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, బాలు, రాంరెడ్డి పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను డీఈవో రాము, తహసీల్దార్ హుస్సేన్ సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య, ఈ–సేవ జిల్లా మేనేజర్ దుర్గారావు, హెచ్‌ఎం శ్రీలత, పీఆర్‌టీయూ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, విజయ, విజయపాల్‌రెడ్డి, నిహారిక, రమాదేవి, చంద్రకళ, హరిప్రసాద్, భీమానాయక్, రాజు పాల్గొన్నారు.

బోన్ మినరల్ డెన్సిటీ ఉచిత వైద్య పరీక్షలు

జనగామ చౌరస్తా, జనవరి 8 : లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆదిత్య ఆసుపత్రిలో సన్ ఫార్మా కంపెనీ సహకారంతో బోన్ మినరల్ డెన్సిటీ (బీఎండీ) ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. దీనికి 150 మంది అవసరార్థులు హాజరయ్యారు. ఈ వైద్య పరీక్షల ద్వారా శరీరంలోని ఎముకల గట్టితనం, పెలుసుతనం నిర్ధారణ చేసుకునే అవకాశం ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మాచర్ల భిక్షపతి, జోన్ చైర్మన్ జైన రమేశ్, సంధ్యారాణి, దోర్నాల రమేశ్, రవి కిరణ్ రెడ్డి, బద్రీనాథ్, రాజేశ్, హరీశ్ రెడ్డి, హేమలత, అశ్విని, నాగలక్ష్మి, వంశీ, గట్టు శ్రీనివాస్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

స్టడీ మెటీరియల్ పంపిణీ

జఫర్‌గఢ్, జనవరి 8 : మండలంలోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల టెన్త్ విద్యార్థులకు వరంగల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను సోమవారం పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు రమేశ్‌బాబు, కార్యదర్శి బండి మన్మోహన్‌రెడ్డి, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం భాస్కర్, సర్పంచ్ టీ అశోక్, ఎంపీటీసీ నీలమ్మ, యార మంజుల, హెచ్‌ఎం కుమార్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న యాద రాములు

రఘునాథపల్లి సర్పంచ్‌గా యాద రాములు

రఘునాథపల్లి, జనవరి 8: రఘునాథపల్లి సర్పంచ్‌గా యాద రాములు సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్‌పై ఇటీవల ఎస్సీ, ఎస్టీ కేసు నమోదై 12 రోజులు రిమాండ్‌లో ఉన్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఒక రోజు కంటే ఎక్కువ జైలులో ఉన్న ప్రజాప్రతినిధులను పదవి నుంచి తొలగించాలి. ఈ నిబంధనతో శివకుమార్‌ను సస్పెండ్ చేస్తూ రెండు రోజుల క్రితం ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఉప సర్పంచ్‌గా యాద రాములును సర్పంచ్‌గా నియమిస్తూ ఉత్తర్వులిచ్చారు. దీంతో రాములుకు పంచాయతీ కార్యదర్శి కవిత బాధ్యతలు అప్పగించారు.

క్షీరగిరి క్షేత్రంలో భక్తుల పూజలు

పాలకుర్తి, జనవరి 8: లక్ష్మీనరసింహస్వామి క్షీరగిరి క్షేత్రంలో సోమవారం భక్తులు పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. సోమేశ్వరుడికి విభూతి, మారేడు దళాలు, పూలు, పండ్లు పలు రకాల సుగంధద్రవ్యాలు సమర్పించారు. పక్కనే ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించారు.

విద్యుదాఘాతంతో 'మిషన్ భగీరథ' కూలీ మృతి

పాలకుర్తి రూరల్, జనవరి 8: విద్యుదాఘాతంతో 'మిషన్ భగీరథ' కూలీ మృతి చెందిన ఘటన మండలంలోని కోతులబాద్‌లో సోమవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. స్టేషన్ ఘన్‌పూర్ మండలం మీదికొండకు చెందిన శివరాత్రి సాంబరాజు(30) 'మిషన్ భగీరథ'లో కూలీగా పని చేస్తున్నాడు. కోతులబాద్‌లో ప్రధాన పైపులైన్ లీకైంది. మండల అధికారులతో మరమ్మతు పనులు చేపట్టారు. విద్యుత్ అధికారులకు సమాచారం లేకుండానే విద్యుత్‌ను ఉపయోగించుకున్నారు. సోమవారం 11కేవీ విద్యుత్ స్తంభం సమీపంలో జేసీబీకి తగిలి విద్యుత్ తీగ ఊడి సాంబరాజుకు తగిలింది. షాక్‌తో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. 'మిషన్ భగీరథ' అధికారుల నిర్లక్ష్యంతోనే సాంబరాజు మృతి చెందాడని పలువురు ఆరోపిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు స్పష్టం చేశారు.

సాంబరాజు (ఫైల్)

గంజాయి రహిత పోలీస్ కమిషనరేటే లక్ష్యం

వరంగల్ వెస్ట్ జోన్ డీసీపీ సీతారాం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 8 : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి, మాదక ద్రవ్యాల నివారణకు శాఖాపరంగా కృషి చేస్తున్నట్లు వెస్ట్ జోన్ డీసీపీ సీతారాం అన్నారు. గతంలో గంజాయి, డ్రగ్స్ వినియోగించిన వారి తల్లిదండ్రులతో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ గంజాయిని విక్రయించిన వారు, వినియోగించిన వారి వివరాలు సేకరించామన్నారు. గంజాయి, డ్రగ్స్‌తో జీవితాలను నష్టపోయి చదువు మధ్యలో ఆపేసిన వారికి పోలీస్ శాఖ తనవంతు సహకారం అందిస్తుందన్నారు. మాదకద్రవ్యాలు విక్రయించే వారుంటే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ సట్ల రాజు, ఎస్సై నాగరాజు, ఏఎస్సై రాజమౌళి, సిబ్బంది శ్రీనివాస్, కుమారస్వామి, రవి ప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ సీతారాం

సైన్స్ ల్యాబ్ పనులకు శంకుస్థాపన

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 8 : మండలంలోని తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణ పనులను సోమవారం వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి మంజూరైన రూ.13.50 లక్షలతో భవన నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ మారపాక యుగేంధర్, హెచ్‌ఎం రాజేందర్, వార్డు సభ్యుడు బర్మ రాజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెడ్డి కులస్తుల సంక్షేమానికి కృషి : ఎంపీపీ

లింగాలఘనపురం, జనవరి 8 : రెడ్డి కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి అన్నారు. సంఘం మండల అధ్యక్షుడు ఐలేని ఆగిరెడ్డి నేతృత్వంలో సోమవారం రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రెడ్డి కులస్తుల్లో పేదరికంలో ఉన్నవారికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ఐలేని ఆగిరెడ్డి, కామిడి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు చాడ వెంకట్‌రెడ్డి, బీ రాజా రవీందర్‌రెడ్డి, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, నాయిని సురేందర్‌రెడ్డి, మంద శ్రీధర్‌రెడ్డి, పోరెడ్డి ఎలేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

బయన్నవాగు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

కొడకండ్ల, జనవరి 8 : మండల కేంద్రంలోని బయ్యన్న వాగు రిజర్వాయర్ నుంచి సూర్యాపేట జిల్లాలోని పంట పొలాలకు సోమవారం నీటిని విడుదల చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు రిజర్వాయర్ తూము వద్ద పూజలు చేసి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929. NTW-5683

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559 NTK-317355

WANTED HOSPITAL STAFF
★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12 to 2pm. NTW-0334

కావలెను
Hero షోరూం నందు పని చేయుటకు మెకానిక్‌లు మరియు రిసెప్షనిస్ట్‌లు కావలెను.
VIYONA MOTORS Cheryala Hero Showroom 9515157333

WANTED
Rizee is hiring Sales Executives Female and Male to work in Warangal, Karimnagar and mahabubnagar. Qualification: GRADUATION OR POST GRADUATION, Experience 0-1 year, Basic pay plus, travel expenses and incentives based on Sales done. Please share your resume to hr@rizee.inRizee contact no: 7075448813

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అయోధ్య రాముడి అక్షింతలు ఇంటింటికీ పంపిణీ

జనగామ చౌరస్తా, జనవరి 8 : అయోధ్య శ్రీరామాలయం తీర్థ ట్రస్టు నుంచి జనగామ పట్టణ కేంద్రానికి చేరుకున్న అక్షింతలను సోమవారం ఇంటింటికి పంపిణీ చేశారు. స్థానిక నగరేశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నుంచి పుర వీధుల్లో అక్షింతలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, నగర సంయోగ రామకృష్ణ, నర్సింహరావు, అయిత శ్రీనివాస్, రాజేశ్వర్, హనుమంతరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట/జఫర్‌గఢ్‌లో..

బచ్చన్నపేట/జఫర్‌గఢ్ : అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను మండల కేంద్రంతో పాటు వీఎస్సార్ నగర్, జఫర్‌గఢ్, కూనూరులో సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూజారులు గణపురం ఆనంద్, రాంబ్రహ్మం, ఎస్సై సతీశ్, సర్పంచ్ కోనేటి స్వామి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కాలియ చిట్టిబాబు, ఉప సర్పంచ్ నరేశ్, ముశిని వేణుగోపాల్, ఏదు సత్యనారాయణ, కమలాకర్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, సంజీవరెడ్డి, ధనుంజయ్, పరమేశ్, కనకయ్య పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : అయోధ్య రాముడి అక్షింతలతో మండలంలోని విస్నూరు, బమ్మెరలో భక్తులు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సర్పంచ్ నకిర్త యాకయ్య, ఎంపీటీసీ మాటూరి యాకయ్య, బాలగాని మహేశ్, వెంకటేశ్, బాలగాని యాకయ్య, ఐలేని సోమేశ్వర్‌రావు, నార్లపురం నరేశ్, బేజాడి సంపత్, వెంకన్న, భద్రయ్య, శ్రీను, రఘు, ఐలేని రాము తదితరులు పాల్గొన్నారు.

జనగామ చౌరస్తా : అక్షింతలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున

పాలకుర్తి : విస్నూరులో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు